ప్రజాశక్తి
గురువారం 5 జూన్ 2025



6 నుంచి ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షలు

అనంతపురం సిటీ : రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025కు సంబంధించి నిర్వహిస్తున్న ఏపీ టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్‌ను ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు డీఈవో ప్రసాద్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ టెస్ట్ ఈనెల 6వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతిరోజు రెండు విడతలుగా జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు అనంతపురంలో 5, తాడిపత్రిలో 1, గుత్తిలో 1, పుట్టపర్తిలో 1, బెంగళూరులో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పేపర్ల వారిగా 45,186 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్, గుర్తింపు కార్డుతో పరీక్ష సమయానికి కంటే 1.-30 గంట ముందుగానే చేరుకోవాలని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వివరాల కోసం https://deoananthapuramu.blogspot.com, cse.ap.gov.in వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. హాల్ టికెట్లో పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు ఇతర తప్పులు ఉంటే అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు పరీక్ష కేంద్రంకు తీసుకెళ్లి డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌కు అందజేయాల్సి ఉంటుందన్నారు.

కరోనా కలవరం..!

- అనంతలో మొదటి కేసు నమోదు
- కోవిడ్ కేసు రావడంతో కలవరం
- ఆందోళన కలిగిస్తున్న పాత భయం





ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో కరోనా కలకలం రేపింది. దేశంలో కరోనా బాధితులు పెరుగుతున్న తరుణంలో జిల్లాలో మెదటి కేసు నమోదయింది. అనంతపురం నగరంలోని పాతూరుకు చెందిన ఓ గర్భిణి బుధవారం జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు చికిత్స నిమిత్తం వెళ్లారు. వైద్యులు అనుమానంతో కోవిడ్ రాపిడ్ టెస్ట్ నిర్వహించగా కోవిడ్ లక్షణాలు ఉన్నాయని తేలింది. దీంతో సదరు మహిళను ఆసుపత్రిలో వైద్యం తీసుకోవాలని సూచించగా ఆమె నిరాకరించి హోం ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులతో వెల్లడించి వెళ్లినట్లు తెలిసింది. కోవిడ్ కేసు నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు హెచ్చరించాయి .

సన్నద్ధత ఎంత..!

కరోనా కేసులు పెరిగితే వైద్యం అందించడానికి సన్నద్ధత ఏ మేరకు ఉందన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. గతంలో కోవిడ్ వచ్చిందంటే వైద్యం అందివ్వడానికి ప్రత్యేకమైన వసతులు ఏర్పాటై ఉండేవి. ఐసోలేషన్ వార్డుల్లో పెట్టి వైద్యం అందించేవారు. ఈ జబ్బు విస్తరించకుండా అవసరమైన నియంత్రణ చర్యలను చేపట్టారు. ఇప్పుడు ఆ సన్నద్ధత ఏది కనిపించడం లేదు. తొలి కేసు నమోదు అయిన నేపథ్యంలో నైనా అధికార యంత్రాంగం ఇటువంటి చర్యలను తీసుకుంటుందా అన్న చూడాల్సి ఉంది.

కలవరపెడుతున్న పాత జ్ఞాపకాలు

మూడు సంవత్సరాల క్రితం ఉమ్మడి జిల్లాలో కోవిడ్ కేసులు గణనీయంగా నమోదయ్యాయి. ఆ సమయంలో వందల సంఖ్యలో మరణాలు సంభవించాయి. ఆ బాధల నుంచి ఇంకా ఆ కుటుంబాలు తేరుకోలేదు. అదే సందర్భంలో ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ ఆంక్షలు నేపథ్యంలో చాలా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఇప్పటికి ఆర్థిక సమస్య నుంచి కుటుంబాలు తేరుకోలేక ఇబ్బందులు పడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో మరోమారు కోవిడ్ ప్రమాదం ఆందోళనకు గురిచేస్తుంది. ఇది ఏ మేరకు తమ జీవితాలపై ప్రభావం చూపుతోందో నన్న గుబులు ప్రజలను వెంటాడుతోంది. నియం త్రణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది.



పోలీసులు అడ్డుకోవడంతో యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామంలో తన నివాసం వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి



పెద్దారెడ్డి గ్రామం నుంచి బయటకు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా ఉంచిన పోలీసు వాహనం

కేతిరెడ్డి పెద్దారెడ్డి గృహనిర్బంధం

యాడికికి వెళ్లకుండా అడ్డగింత-పోలీసుల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-యల్లనూరు

అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు గహ నిర్బంధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొనేందుకు యాడికి మండల కేంద్రానికి వెళ్తున్న ఆయన్ను పోలీసులు బుధవారం ఉదయం అడ్డుకున్నారు. శాంతిభద్రతల నేపథ్యంలో యాడికికి వెళ్లేందంటూ పోలీసులు ఆయనకు తెలియజేశారు. యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామంలోని ఆయన నివాసంలోనే నిర్బంధించారు. తాను తాడిపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు కోర్టు అనుమతి ఉన్నా ఎందుకు పదేపదే అడ్డుకుంటున్నారని కేతిరెడ్డి పెద్దారెడ్డి పోలీసులతో వాగ్వాదం చేశారు. పోలీసులు మాత్రం శాంతిభద్రతల పేరుతో పెద్దారెడ్డిని గహనిర్బంధంలోనే ఉంచారు.

తాడిపత్రి ఎవరి జాగీరు కాదు :పెద్దారెడ్డి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గువుతోందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్బంధం చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఎక్కడైనా స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఉందన్నారు. అలాంటిది తాడిపత్రి నియోజకవర్గంలో తనను ఎక్కడికీ వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. తాడిపత్రి ఎవరి జాగీరుకాదన్న విషయాన్ని కొందరు గుర్తుంచుకోవాలన్నారు. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకే జిల్లా ఎస్పీ నడుచుకోవడం సరికాదన్నారు. తన అనుచరులపై అక్రమ కేసులు బనాయించి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తాడిపత్రికి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చినా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ విషయంపై తాను జిల్లా ఎస్పీని కలుస్తానని పెద్దారెడ్డి తెలియజేశారు.



జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్

ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్లో వేగం పెంచాలి

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-చిలమత్తూరు

బెంగళూరు - విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు త్వరగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఎక్స్‌ప్రెస్ హైవే పనులను పరిశీలించారు. కోడూరు తోపు వద్ద పనులను పరిశీలించి అక్కడి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలో పనులు వేగవంతం చేయాలని జాతీయ రహదారుల ఇంజినీర్లను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే బెంగళూరు నుంచి విజయవాడకు సంబంధాలు ఏర్పడతాయన్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గడంతో పాటు ఖర్చులు తగ్గుతాయన్నారు. జిల్లాలో జరుగుతున్న ఈ పనుల్లో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల ఇంజనీర్లు ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తూ త్వరగతిన పూర్తి కావడానికి తన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణానది నీటిని తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జలసాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగంగ రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 సంవత్సరాలు గడిచినా నేటికీ రిజర్వాయర్లు, కాలువ పనులు పూర్తి చేసి ఒక్క ఎకరా కూడా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని విమర్శించారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ అవసరం ఉండగా వీటిని పూర్తి చేయకుండా, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వందల టీఎంసీలు కృష్ణానది నీళ్ల సముద్రంలో కలిసిపోతున్నాయని, ఈ సంవత్సరం సముద్రంలోకి పోయిన నీటితో 90 లక్షల ఎకరాలకు సాగునీరు పారించవచ్చునని చెప్పారు. హంద్రీనీవా, గాలేరు, నగరి ప్రాజెక్టుల ద్వారా తగిన నీటిని తీసుకోలేని పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ. 40 వేల కోట్లు అవసరం ఉన్నదని, ఇలాంటి పరిస్థితులు 80వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి గోదావరి జలాలను బనకచర్లకు తరలించి ప్రతి ఎకరాకు నీళ్ల ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటంలో అర్థం లేదన్నారు. గోదావరి, పెన్నా అనుసంధానం పథకంలో గోదావరి కష్ణా డెల్టా ప్రాంతాలలో 25- 26 లక్షలకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని చంద్రబాబు స్వయంగా చెప్పిన అంశాన్ని వారు గుర్తు చేశారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు కోస్తా ప్రయోజనాల కాపాడడం కోసమే తప్ప రాయలసీమ ప్రయోజనాల కోసం కాదన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు పథకం వల్ల బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో కృష్ణా జలాలలో కోత విధించే ప్రమాదం పొంచి ఉందని, గోదావరి జలాలు బనకచర్లకు ద్వారా రాయలసీమకు తరలిస్తే కృష్ణా జలాలు తమకే కావాలని తెలంగాణ వాదనకు బలం చేకూరి నికర జలాలు కూడా దక్కకుండా పోయే ప్రమాదం ఉంటుందన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు పథకం రూపొందించిన సంస్థలు కాంట్రాక్టర్ల కోసం రూపొందించిన పథకం తప్ప ప్రజా ప్రయోజనాలను అది నెరవేర్చ లేదని, ఆ సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి, బనకచర్ల ప్రాజెక్టును విరమించాలని, పోలవరం- అమరావతి పేర ఒక ప్రాంతంలోనే అభివృద్ధి కేంద్రీకరించడం ద్వారా రాయలసీమకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివద్ధి అంటే అమరావతి-పోలవరమే కాదని, తరతరాలుగా కరువుకు గురవుతున్న రాయలసీమను అభివృద్ధికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి, కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించటమే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు. రాయలసీమలో 90 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఎకరాకు, ప్రతి చెరువుకి నీళ్ల ఇస్తామని చెబుతున్నారని, ఏ రకంగా ప్రతి ఎకరాకు నీళ్ల ఇస్తారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధికి తన దగ్గర బ్లూ ప్రింట్ ఉందనిముఖ్యమంత్రి చెబుతున్నారని, అది ఏదో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జల సాధన సమితి నాయకులు సడ్లపల్లె చిదంబరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జమీల్, అమానుల్లా, ఆదినారాయణ, రాజశేఖర్ రెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక నాయకులు రవి, రమణ, హరి, తిప్పేస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు



వెన్నుపోటు దినంలో భాగంలో పుట్టపర్తిలో నిరసన ప్రదర్శన చేస్తున్న వైసిపి శ్రేణులు

వైసిపి నిరసన స్వరం

జిల్లా వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' ర్యాలీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి పక్ష వైసిపి ఆధ్వర్యంలో 'వెనుపోటు దినం' నిరసన కార్యక్రమాలను బుధవారం కొనసాగాయి. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎండగట్టారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలను చేపట్టారు. అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు పాల్గొన్నారు. చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలను గుర్తు చేస్తూ వైసీపీ నాయకులు ప్రసంగించారు. బాబు షూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సూపర్-6 అమలు జరగలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 6లో

పేరూరు జలాశయానికి నీరందించే పనులు ప్రారంభించాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత,నాయకులు శ్రీరామ్

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు అప్పర్ పెన్నార్ జలాశయానికి నీరందించే పనులు పున:ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని హంద్రీనీవా అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి హంద్రీనీవా అధికారులతో సమావేశమయ్యారు. హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో పేరూరు జలాశయానికి నీరందించే పనులు కొంత వరకు జరిగాయని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అవి ఎక్కడికక్కడ ఆగిపోయాయని అన్నారు. అప్పట్లో భూసేకరణ జరిగిందని.. ఇంకా రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణ చేయాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరులశాఖ మంత్రి దృష్టికి ఈ అంశాలు తీసుకెళ్లామని.. దీనిపై ప్రస్తుత పరిస్థితి గురించి నివేదికలు పంపాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, భూములకు ఎంత వరకు పరిహారం ఇవ్వాలన్న దానిపై నివేదిక ఇవ్వాలన్నారు. త్వరలోనే ఆర్థిక మంత్రిని కలిసి పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెరువులకు నీరందించే విధంగా తూములు, కాలువపై రైతులకు అనుకూలంగా బ్రిడ్జిలు ఏర్పాటుపై ఆరా తీశారు. నిర్దేశిత చెరువులన్నింటికీ నీరందించేలా తూములు ఏర్పాటు చేశామనిబ్రిడ్జిలు కూడా నిర్మిస్తామని అధికారులు వివరించారు. మరో రెండు చెరువులకు కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పగా.. వాటికి కూడా త్వరలోనే తూములు ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. త్వరితగతిన పేరూరు జలాశయానికి సంబంధించిన నివేదికలు పంపి నీరందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత, నాయకులు పరిటాల శ్రీరామ్ అధికారులకు సూచించారు.

జనావాసాల్లో చిరుత సంచారం

ప్రాణ భయంలో ప్రజలు
పట్టించుకోని ఫారెస్టు అధికారులు

ప్రజాశక్తి - అగళి

మండలంలోని హుల్లేకెర, దేవరపల్లి, హెచ్‌డి హళ్లి తండా, గాయత్రి కాలనీ, వడ్రహట్టి, పి.బ్యాడిగెర, పరిసర ప్రాంతాల్లో వారం రోజుల నుంచి మూడు చిరుతలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వారం రోజుల క్రితం గాయత్రి కాలనీ లోని ముద్దప్ప గొర్రెపు మందలో రెండు మేకలను ఓ చిరుత తినేసింది. అప్పటినుంచి వరుసగా ఆ ప్రాంతంలో సంచారం చేస్తూ రోజూ ఎక్కడో ఒక చోట మూగ జీవాలను తినేందుకు చిరుతలు జనావాసాల్లోకి వస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా వడ్రహట్టి లోని వీరభద్ర గొర్రెల ముందలో ఒక మేకను తిని వేసింది. అంతేకాకుండా వడ్రహట్టి లో ఏడు కుక్కలను తినేసింది.ఆ ప్రాంతంలో జింకలను రెండు చిరుతలు వెంబడించి చంపి తింటున్న దృశ్యాలను తాము చూశామని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో బ్యాడిగెర కు చెందిన లోకేశ్ పొలంలో ఎనుము పై దాడి చేస్తుండటాన్ని చూసి అక్కడున్న వారు పెద్ద ఎత్తున కేకలు వేయడంతో చిరుత అక్కడ నుంచి పరిగెత్తుకుంటూ వెళ్ళి పోయింది. చిరుతలు ఆ పరిసర ప్రాంతాల్లో రాత్రిపూట కాకుండా పగటిపూట తిరుగుతూ సంచారం చేస్తూ ప్రజలను భయం భ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిరుతల సంచారం గురించి ఫారెస్టు అధికారులకు సమాచారమిచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిరుతల భయంతో వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి చిరుతల బారి నుంచి కాపాడాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని నింకంపల్లి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులు, మురికి కాలువలు, పారిశుధ్యం, వీధి దీపాలు, నీటి సమస్యల గురించి ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ ముస్తాక్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబీవుల్లా, సీనా, లోకేష్, వెంకటేష్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో మెరుగైన జీవితం

ప్రజాశక్తి - పావగడ

పేద పిల్లల చదువుకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పిందని, విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవితాన్ని నిర్మించుకోవాలని మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప తెలిపారు. పావగడ తాలూకాలోని కొడిగెనహళ్లిలోని మురార్జీ పాఠశాలలో కొడిగేన హళ్లి, న్యాయదగుంటె నాగరిక కమిటీ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలో వందశాతం ఫలితాలకు కారకులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ అడిక్షన్‌కు దూరంగా ఉండి చదువుపై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చేయడం విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. తాలూకాకు మురార్జీ కళాశాల అవసరమని, దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిప్పేస్వామి, గ్రామపంచాయతీ సభ్యులు, సీనియర్ నాయకుడు తిమ్మారెడ్డి, ఎన్.ఎ.ఈరన్న, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలోని కళాశాలలు ,ప్రధాన జన సంచార ప్రదేశాలలో శక్తి యాప్ పై శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలను బుధవారం నిర్వహించాయి. డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో శక్తి బృందాలు కళాశాలలో విద్యార్థులకు, రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ,ముఖ్యమైన ప్రదేశాలలో ప్రజలకు,మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ వాట్సాప్ నంబర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచండి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని డిఐఇఒ సయ్యద్ మౌలా సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులను, విద్యార్థుల హాజరును పరిశీలించారు.వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికను రూపొందించుకుని. ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ అనురాధ, తలుపుల కళాశాల ప్రిన్సిపల్ చెన్నకేశవప్రసాద్, ఆధ్యాపకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి పెనుకొండ

రాయితీపై విత్తన వేరుశనగకాయలు కావాల్సిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కేసి చందన తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాలలో 40శాతం రాయితీతో వేరుశనగ కాయలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు తమ పేర్లను ఆయా రైతు సేవా కేంద్రాల్లో 5 వ తేదీ నుంచి విత్తన రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని చెప్పారు.. పెనుకొండ మండలానికి 651 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు.అనంతరం మండలంలోని వెంకటరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం వద్ద వెంకటరెడ్డి పల్లి రైతుల సమక్షంలో పెనుకొండ మండల వ్యవసాయ అధికారిణి కె సి చందన విత్తన వేరుశెనగ నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతు పాల్గొన్నారు.

జనసేన నాయకుల సంబరాలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

వైసిపి పాలన అంతమై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతిని తలపించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషకరమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రోజును వెన్నుపోటు దినంగా ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.

మెనూ తప్పక పాటించాలి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ, రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలల భోజన ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పక పాటించాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. బుధవారం పట్టణంలోని అజీజియా పాఠశాలలో ఏజెన్సీ నిర్వకులకు, సహాయకులకు భోజనం ఎలా ఉండాలి, ఎలా చేయాలి అని అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ, ఏజెన్సీ నిర్వాహకులు సంపాదన కోసం కాకుండా సేవా దృక్పథంతో ఏజెన్సీని నిర్వహించాలన్నారు. అనంతరం సి ఆర్ పి లు ప్రవీణ్, కౌశిఫ్ ఖాన్ ల ఆధ్వర్యంలో భోజన ఏజెన్సీ నిర్వాహకులకు వంట వండడంలో కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, సిఆర్‌టిలతోపాటు ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

'ఐసిహెచ్-5' ఆముదం సాగుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - నల్లచెరువు

ఐసిహెచ్ రకం ఆముదం పంటసాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని శ్రాస్తవేత్తలు చెప్పారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ పరిశోదనా స్థానం, రేకులగుంట, ఐసిఎఆర్, ఐఐఒఆర్ సహకారంతో బుధవారం నల్లచెరువు మండలంలో ఐసిహెచ్ –5 రకం ఆముదం విత్తనాలను రైతులకు సరఫరా చేశారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వేరుశెనగకు ప్రత్యామ్నాయంగా ఐసిహెచ్ రకం ఆముదం పంటను సాగు చేయాలన్నారు.ఈ పంట అధిక దిగుబడులు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యన్యాయ పంటగా ఆముదం కొత్త రకం ఐనా %క్ష్మీజ౹% – 5 రకం వేయడం వలన ఎకరాకు 5 నుంచి 6 క్వి%శీ% టా ల్లా దిగుబడి వస్తుంది మరియు ఎకరాకు 15 వేలు లాభం వస్తుంది రైతుకి లాభదయకం గా ఉంటుందిబాని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయశంకర్‌బాబు, మంజునాథ్, వెంకటేశ్వర్లు, నజీరుద్దీన్, ఎడిఎ సత్యనారాయణ, సనావుల్లా, ఎఒ భారతి తదితరులు పాల్గొన్నారు.



ఆముదం విత్తనాల పంపిణీలో శాస్త్రవేత్తలు, రైతులు

తలుపులలో 'మన ఇంటికి మన ఎమ్మెల్యే'

ప్రజాశక్తి - తలుపుల

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేపట్టిన మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బుధవారం తలుపుల మండలంలో ప్రారంభించారు. ల మండలం పెద్దన్నవారి పల్లి పంచాయతీ సంగటి వారి పల్లి గ్రామం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల గొంది, ఎస్.వడ్డిపల్లి, కొటాల, మైరాడ, పెద్దన్నవారిపల్లి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, మేడే శంకర, మల్లెల రమణ, జయచంద్ర, గంగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా వేములగొందికి వెళుతున్న ఎమ్మెల్యే కొట్టాల పరిధిలో కడపజిల్లాకు చెందిన శ్రీనివాసులు అనే ద్విచక్రవాహదారుడు ప్రమాదంలో గాయపడి ఉండటాన్ని గమనించారు. వెంటనే స్పందించి తమ సొంత కారులో ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయించారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం

ప్రజాశక్తి-హిందూపురం

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింభించే విధంగా వచ్చే వినాయక ఉత్సవాలను జరుపుకుందామని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. రానున్న వినాయక పండుగను పురస్కరించుకుని బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలోని హిందూపురం పట్టణంలో వినాయక ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయన్నారు. అయితే విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విగ్రహాలను మట్టితోనే తయారు చేయించాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వినాయక నిమజ్జన కోనేరును పరిశీలన చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటేశు, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, డిఎస్‌పి మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్, మున్సిపల్ ఆరోగ్య అధికారి శక్షభన్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

యోగాతో ఆరోగ్యం : కలెక్టర్



యోగాసనంలో ఎమ్మెల్యే కందికుంట, కలెక్టర్ టిఎస్. చేతన్, తదితరులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

యోగాతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు, యోగాంధ్ర లో భాగంగా బుధవారంకదిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వద్ద తేరు బజారులో యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో శారీరక రుగ్మతలు దూరం అవుతాయన్నారు. మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. మే 21 వ తేదీన పుట్టపర్తి నుండి యోగాంధ్ర ప్రారంభిండం జరిగిందని, ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తి నందు రెండు వేల మందితోయోగాసనాలు చేయించినట్లు వివరించారు. శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, మనస్సు, శ్వాస, వ్యాయామమే యోగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏం.ఎస్. పార్థసారథి , టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ , మున్సిపల్ ఛైర్‌పర్సన్ దిల్షాద్ ఉన్నీసా బహుద్దీన్, వైస్ చైర్మన్లు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి, ఆర్డీవో శర్మ, టూరిజం అధికారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మనసు, శరీరాన్ని ఏకీకృతం చేయడమే యోగ అనిమున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అగ్నిమాపక కేంద్రం, ప్రెస్ క్లబ్ సంయుక్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా అగ్నిమాపక కేంద్రం ఆవరణలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, డీఎస్పీ మాట్లాడుతూ, మానవుడి జీవితంలో యోగ నిత్యకృత్యం కావాలన్నారు. మానసిక ప్రశాంతత కోసమే కాకుండా శారీరక ఉల్లాసం కోసం కూడా యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కారక్రమంలో వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రామాంజనేయులు, ప్రశాంత్ తో పాటు పాత్రికేయులు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, సువర్ణ భారతి కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణం, మదీనా మసీదు వీధిలో నివాసముండే షేక్ దాదా పీర్ అనే యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి తెలిపారు. పాతకక్షలను మనస్సులో పెట్టుకుని గత నెల 30న రాత్రి 8: 30 గంటల సమయంలో ముజ్జు, మైను, ఇనాం, తన్వీర్ , రఫిక్ షేక్‌దాదాపీర్‌పై కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ కేసులో ముజ్జు, మైను, ఇనాంను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించారన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - పావగడ

పావగడ తాలూకాలోని వై.ఎన్. హొసకోట సమీపంలో మహిళ మృతదేహం మంగళవారం లభ్యమైంది. హొబళి కేంద్రం నుంచి మేగలపాళ్యం వెళ్లే రహదారి పక్కనే ఉన్న కోలేటప్పన కొండ దిగువన కుళ్లిపోయిన స్థితిలో మహిళ మృతదేహం లభ్యమైంది. గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించగా, పీఎస్ఐ మాళప్పనాయికుడు, పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహం చన్నమ్మనహళ్లికి చెందిన నరసింహులు భార్య ఓబలమ్మ (38)గా గుర్తించారు. కి వెళ్లి పరిశీలించారు. శవం నడివయస్సు గల మహిళ అని నిర్ధారణ అయింది. మే 23న ఆంధ్రప్రదేశ్‌లోని చన్నంపల్లి గ్రామానికి చెందిన ఓబలమ్మ (38) అనే వివాహిత అదృశ్యమైనట్లు కంబదూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కొన్ని నెలల క్రితం భర్తను కోల్పోయిన ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.ఆమె తన పెద్ద కుమార్తె వివాహానికి ఆభరణాలు వగైరా సిద్ధం చేస్తుండగా అకస్మాత్తుగా స్వగ్రామం నుంచి తప్పిపోయింది. ఇప్పుడు ఆమె మృతదేహం లభ్యం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. విచారణ అనంతరం నిజానిజాలు బయటకు వస్తాయని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు. మధుగిరి డీఓఎస్పీ మంజునాథ్, పావగడ రూరల్ సీపీఐ గిరీష్, పీఎస్ఐ రామచంద్రప్పతో పాటు ఆంధ్రప్రదేశ్ పోలీసులు తదుపరి విచారణ జరుపుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - బత్తలపల్లి

చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. గరిసినపల్లి పరిసర ప్రాంతంలో గల చిత్రావతి నది నుండి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని విచారించగా ఆ ట్రాక్టరు రామాపురం గ్రామానికి చెందిన కప్పల వీరనారప్పదని తెలిసిందన్నారు. ట్రాక్టరును సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ షాపు తనిఖీ

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండల పరిధిలోని డి కొత్తపల్లి లోని రేషన్ షాపు ను తహశీల్దార్ దేవేంద్ర నాయక్ బుధవారం తనిఖీ చేశారు. తూకాలను,రేషన్ బియ్యం బస్తాలను పరిశీలించారు.లబ్దిదారులకు తూకాలలో ఎటువంటి తేడాలు రాకుండా నిర్ణయించిన సమయంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి నెలా 15 వ తేదీ వరకు రేషన్ పంపిణి జరుగుతుందని,ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరలా సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఏమినిది గంటల వరకు పంపిణీ చేపట్టాలని,వయోవద్దులకు,వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరఫరా చేయాలని సూచించారు.

నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణానికి తాగునీటి సరఫరా చేసే పైపులైన్ల మరమ్మతుల కారణంలో రెండురోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. పార్నపల్లి నుండి ధర్మవరం వరకు ఉన్న పైపులైనులో పలుచోట్ల లీకేజీలు ఏర్పడి నీరు వృథా అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో వాటి మరమ్మతుల కారణంగా ఈనెల 6వ, 7వ తేదీలలో నీటి సరఫరాలు నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజల్ని మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీయండి

'వెన్నుపోటు దినం'లో వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రజల్ని మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాలని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అన్నారు. ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మభ్యపెట్టి, గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని "వెన్నుపోటు" పొడిచిన చంద్రబాబు ప్రభుత్వం మోసపూరిత విధానాలను అవలంభిస్తోందని విమర్శిస్తూ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం బుధవారం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించారు. వైసిపి కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఈసందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఏవో వినతి పత్రం అందించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రకటించిన పథకాలను అటకెక్కించి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడు ఎన్నికల నిర్వహిస్తే కూటమి ప్రభుత్వం ఘోరంగా ఓటమిపాలవుతుందని ఆమె జోస్యం చెప్పారు. ఎక్కడో గ్రామాలలో ఒకటి రెండు రోడ్లు వేసి అభివృద్ధి చేశామనిడప్పు కొట్టుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పొగాకు రామచంద్ర సుధాకర్ రెడ్డి సోమందేపల్లి జడ్పిటిసి అశోక్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వెన్నుపోటు దినం ర్యాలీలో వైయస్సార్‌సీపి లీగల్ సెల్ రాష్ట్ర సెక్రటరీ నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, నాగిరెడ్డి ,బాలాజీ, రవి, జావీద్, చంద్ర శేఖర్ అశ్వర్ధ నారాయణ, నారాయణప్ప, సోమ శేఖర్ తదితరన్యాయవాదులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: వైసిపి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో చేపట్టిన వెన్నుపోటు దినం ర్యాలీకి కొత్తచెరువు నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్. శ్యాంసుందర్ రెడ్డి. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి. మహాలక్ష్మి సూరి. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు. వడ్డే నారాయణ. వైయస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాదయాత్ర వాల్మీకి శంకర తదితరుల నేతృత్వం వహించారు.

మడకశిర రూరల్ : నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఈరల కప్ప ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు నళిని రంగే గౌ డు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, గోవర్ధన రెడ్డి, ఆనంద రంగారెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీలిచ్చి వాటిని గాలికోదిలేసిందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విమర్శించారు. వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం శ్రీనివాసులు, గడ్డం కుళ్లాయప్ప, సాయికుమార్, బాలిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉషశ్రీ చరణ్, తదితరులు

బత్తలపల్లి : మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి–ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమానికి బత్తలపల్లి మండలం నుంచి భారీ ఎత్తున వైసిపి నాయకులు తరలివెళ్లారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ ప్రెసిడెంట్ షరాట్ యోగానంద ఆచారీ, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరుల నేతృత్వంలో ధర్మవరం వెళ్లారు.

మడకశిర : అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈర లక్కప్ప విమర్శి:చారు. పట్టణంలో వైఎస్ఆర్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను అబద్ధపు హామీలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రంగయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, జిబి సుధాకర్, నీలకంఠాపురం తిప్పేస్వామి, జమ్మనపల్లి నరసింహమూర్తి, జిల్లెడగుంట మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి నాయకులు ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచారని వైసిపి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి శంకర్ నారాయణ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విమర్శించారు. వైసిపి తలపెట్టిన వెన్నుపోటు దినంలో భాగంగా బుధవారం వైసిపికార్యాలయం నుంచి ఆర్టీసీ డిపో, గోకులం మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా ఏడాది అయిందని ఈ కాలంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని అన్నారు. సొంత మామ ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచాడని అన్నారుఅనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి రమణారెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు, నాయకులు, మాధవరెడ్డి, గంగాద్రి, జడ్పిటిసి లక్ష్మీ నరసమ్మ, తెలుగు భాస్కర్ రెడ్డి, నరసారెడ్డి, కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

హిందూపురం : ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ దీపికా వేణురెడ్డి అన్నారు. వెన్ను పోటు దినం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో వేలాది మందితో కలిసి వైసిపి నాయకులు అంబేద్కర్ సర్కిల్ నుంచి తహశీల్దార్ కార్యలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వినతిని అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌలూరు మధుమతి రెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జిల్లా ఉపాధ్యక్షుడు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి,ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే వైసిపి పాట్లు : టిడిపి

ప్రజాశక్తి-పెనుకొండ

రాజకీయ ఉనికి కోసం వైసిపి నానాపాట్లు పడుతోందని టిడిపి నాయకులు విమర్శించారు. రోజురోజుకు ఎన్డీఏ కూటమిపై ప్రజల్లో వస్తున్న నమ్మకాన్ని జీర్ణించుకోలేక వైసీపీ లేనిపోని ఆరోపణలు చేస్తోందనిరాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, మండల కన్వీనర్లు శ్రీరాములు, ఈశ్వర్ ప్రసార్ విమర్శించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం పై తెలుగుదేశం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏపీని పట్టిపీడిస్తున్న సైకో పాలనను విముక్తి చేసి, ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు పండుగ చేసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు అని అన్నారు. వెన్నుపోటు దినోత్సవం అని వైసిపి నాయకులు నిరసన తెలియజేస్తుంటే హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అవగాహన లేకుండా మాట్లాడుతోందని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికార. ఫ్రీకాట్ మిల్ గతంలో మంత్రిగా ఉన్న శంకర నారాయణ హయాంలోనే మూసివేశారని ఇది తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. 2019–24 మధ్యలో చేసిన అభివృద్ధికి ఈ ఏడాదిలో పెనుకొండ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధికి మంత్రి సవిత తరపున చర్చకు సిద్ధమని ఉషశ్రీ కి సవాల్ విసిరారు. మంత్రి సవిత పై మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ చౌకబారు రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పడకేసిందని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి కాకనే అభివృద్ధి చేసి చూపించామనిస్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ మాట్లాడిన మాటల పై ఎమ్మెల్యే కందికుంట ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక కోట్లాది రూపాయలు నిధులు తీసుకొని వచ్చి కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉషశ్రీ చరణ్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా ఉన్న హోదాతో మాట్లాడితే బాగుంటుందన్నారు. వైసీపీ పాలనలో గంప మన్నువేయని అప్పటి ప్రజాప్రతినిధులకు నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించిన స్థాయి లేదన్నారు. వైసీపీ అధినేతను భవిష్యత్తులో ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తూ తలుపుల మండలం నుంచి మన ఇంటింటికి మన ఎమ్మెల్యే అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు నాగేంద్రప్రసాద్, బహుద్దీన్, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పెనుకొండలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

నల్లమాడ : నల్లమాడలోతెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలు నిర్వహించింది. డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు క్లినిక్ సమీపంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొట్లో మంజూ రెడ్డి, డి గన్ రెడ్డి, కొండ్రెడ్డి బయా రెడ్డి, ఎం రవి కుమార్ ,డ్రైవర్ నరసింహులు, ఎం ప్రభాకర్, డి హనుమంత రెడ్డి, మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న వెన్నుపోటు కార్యక్రమం సిగ్గుమాలిన కార్యక్రమం అని టిడిపి నాయకులు విమర్శించారు, బుధవారం మండల కేంద్రంలోని పెనుగొండ పావగడ ప్రధాన రహదారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు హరీష్ కార్యాలయం లో మండల నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి కారణమైన తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్ వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరహరి, మాధవ, చిన్నప్పయ్య, నరసింహులు, వెంకట్రాంరెడ్డి, అశ్వర్థ నారాయణ, చంద్రమౌళి, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : అధికారంలో కోల్పోయిన జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని సోమందేపల్లి మండల తెలుగుదేశం నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తులకు, సొంత పార్టీ నాయకులకు వెన్నుపోటు పొడిచిన జగన్మోహన్ రెడ్డి నేడు వెన్నుపోటు దినం జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నడింపల్లి వెంకటేష్, వెంకటరమణ, డివి ఆంజనేయులు, సిద్ధి లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : ప్రజలను నమ్మించి వంచించి మోసం చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. పట్టణం లోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నాయనను చంపినందుకు గొడ్డలిపోటు దినం, కన్నతల్లిని చెల్లికి మోసం చేసినందుకు వంచించిన దినం జరుపుకోవాలని జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు.ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈరఅక్కులప్పపై ఆయన ధ్వజమెత్తారు. ఈర అక్కులప్ప చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

పుట్టపర్తి రూరల్ : ఆంధ్రప్రదేశ్లో వైసిపి విధ్వంస పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచి ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజా తీర్పు కూటమి ప్రభుత్వం బాధ్యతను మరింత పెంచిందన్నారు.